

keratam.in www.digital.keratam.in

# కెరటం

బుధవారం, 26 ఏప్రిల్ 2023 పేజీలు 08



# తెలంగాణ వైపు.. దేశం చూపు

## ప్రభుత్వ విప్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు

- తెలంగాణ రాష్టానికి కారణజన్ముడు కెసిఆర్
- పగటివేషగాల్లకు తెలంగాణ అభివృద్ధి చెంపపెట్టు
- కొత్తగూడెం జిల్లా కేంద్రంలో.. ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**శామ్, ఏప్రిల్25(కెరటం ప్రతినిధి)**

భారతదేశంలో 65 సంవత్సరాలుగా ఏలిన అనేక పార్టీల పరిస్థితులు చూస్తే అగమ్యగోచనంగా మారిందని ప్రజా శ్రేయస్సు కోరుతూ చక్కదిద్దుకునే అవకాశం ఉన్నప్పటికీ ప్రజలను మభ్యపెడుతూ అనేక హామీలను తుంగలో తొక్కుతూ దేశ అభివృద్ధికి అవరోధాలు ఏర్పరిచిన ప్రబుద్ధుల నుంచి తాము కోలుకోవాలని దేశ ప్రజలు ప్రస్తుతం తెలంగాణ వైపుకు చూస్తుందని దేశ ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీగా ఆవిర్భవించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టే అనేక సంక్షేమ పథకాలు అమలు చూసి దేశ ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ వైపుకు చూస్తున్నారని వినపాక ఎమ్మెల్యే ప్రభుత్వ విఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు స్పష్టం చేశారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని టిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. తొలిత జిల్లా పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రేగా మాట్లాడుతూ పార్టీ కుటుంబ సభ్యులకు పార్టీ శ్రేణులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు., తొలిత తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేశారు, ప్రొఫెసర్ జయశంకర్ స%శ్రీ%చిత్రపటానికి పూలమాలలు ఘన నివాళులర్పించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో 22 ఏండ్లు పార్టీ ఆవిర్భావం 9 ఏండ్ల ప్రగతి ప్రస్థానం నేడు దేశానికి ఆదర్శంగా నిలిచింది అన్నారు, దేశంలో గుణాత్మక మార్పు తెచ్చేలా ఇప్పటికే వివిధ రాష్ట్రాల నుంచి బీఆర్ఎస్ పార్టీకి ప్రజాధరణ మద్దతు వస్తున్న విషయం తెలిసిందే అన్నారు, నాడు పార్టీ ఆవిర్భావం చేసి అనతి కాలంలోనే దేశంలో ఏ ప్రభుత్వం చేయని ఎన్నో సంక్షేమ పథకాలు నేడు ప్రజలకు అందిస్తుంది పేద ప్రజలకు రైతులకు చేస్తున్న పథకాలు గొప్పవి సీఎం కేసీఆర్ లాంటి నాయకుడు దేశానికి అవసరమని దేశ ప్రజలు కోరుకుంటున్నారు అన్నారు, ఆదిశగానే జాతీయ పార్టీగా బి ఆర్ ఎస్ ఆవిర్భావం జరుగుతుంది అన్నారు, ఘనంగా రైతు సంక్షేమం దళిత బంధు మహిళా సంక్షేమం ,పల్లె ప్రగతి పట్టణ ప్రగతి , రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్, కాళేశ్వరం ప్రాజెక్ట్, మిషన్ కాకతీయ, వితంతువులు, దివ్యాంగులు బీడీ కార్మికులు ,బోధ బాధితులు, డయాలసిస్ రోగులకు, అదేవిధంగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం మిషన్ భగీరథ కెసిఆర్ కిట్, కెసిఆర్ న్యూట్రిషన్ కిట్లు, అమ్మ ఒడి వాహనాలు, సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు, అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయి అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పగటివేషగాళ్ల పోజులు ఎక్కువయ్యాయని ప్రజలు వారికి గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైంది అన్నారు. కళ్ళు ఉండి కూడా చూడలేని కబోధులకు ఏం చెబుతామని రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు దేశంలో కొన్ని రాష్ట్రాలు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలకు అనుగుణంగా ముందుకు అడుగు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అసెంబ్లీకి అడుగుపెట్టనివ్వకుండా తాము ఎదుర్కొంటామని అనేక ప్రేలాపనలు చేస్తున్న వారి ముఖం నెవ్వెరబోయేలా ప్రజలిచ్చే తీర్పే వారికి చెంపపెట్టు అవుతుందని స్పష్టం చేశారు. ప్రజలను మభ్యపెడుతూ మసిబూసి మారేడు కాయ చేయడం లేనిపోని హామీలు ఇచ్చి మభ్యపెట్టడం ముఖ్యమంత్రి కేసీఆర్ కు సాధ్యం కాదని ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడమే కాకుండా తెలంగాణ బిడ్డల కోసం అనునిత్యం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ను దేశవ్యాప్తంగా ప్రజలు స్వాగతిస్తున్నారని ఈ విషయం అందరికీ తెలుసునని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశంలో ప్రజలు మరోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పరిపాలన కొనసాగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధులు జేవీఎస్ చౌదరి, లకావత్ గిరిబాబు, ఎస్కే అన్వర్, రాష్ట్ర నాయకులు గ్రంథాలయ డైరెక్టర్ మోరే భాస్కర్, జిల్లా బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు కర్నే మురళి, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు అనుదీప్, సీనియర్ నాయకుడు యూసఫ్, రావి రాంబాబు, భీమా శ్రీధర్, మోరే రమేష్, రేగా యూత్ ఇంచార్జి పోతురాజు రవి, తదితరులు పాల్గొన్నారు.

---

## పెండింగులో ఉన్న తునికాకు బోనస్
# తక్షణమే విడుదల చేయాలి

2

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల
# జిల్లా కార్యవర్గం ఎన్నిక

2

## పెండింగులో ఉన్న తునికాకు బోనస్

# తక్షణమే విడుదల చేయాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా
- జిల్లా జేసీకి వినతిపత్రం అందించిన నేతలు



**శామ్, ఏప్రిల్25(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి జిల్లాలో 2016 నుంచి 2021వరకు పెండింగులో ఉన్న సుమారు రూ.100 కోట్ల తునికాకు బోనసును తక్షణమే విడుదల చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళ వారం జిల్లా జేసీ వెంకటేశ్వరరావును కలిసి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు పెండింగులో వున్న తునికాకు బోనస్ విడుదల చేసిన ప్రభుత్వం భద్రాద్రి జిల్లాపై వివక్షత చూపడం సరైందికాదని అన్నారు. పూర్తిగా గిరిజనులు నివసించే ఏజెన్సీ గ్రామాలతో మిళితమై వున్నా భద్రాద్రి జిల్లా తునికాకు కార్మికులను విస్మరించడం దారుణమన్నారు.

ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన, గిరిజనేతర పేదలకు ప్రజలకు రెండోవ పంటగా తునికాకును సేకరిస్తూ ఉపాధి పొందుతు న్నారని, వీరికి రావలసిన ఏడు సంవత్సరా లకు సంబంధించి రూ.100కోట్ల బకాయి బోనస్ బకాయిలు విడుదల రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి వినతిపత్రం అందించినట్లు తెలిపారు. బోనసుతో పాటు 50 ఆకుల కట్టకు రూ.5లు చెల్లించాలని, ఆకు సేకరణలో ప్రమాదాల బారినపడి మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తునికాకు కార్మికుల శ్రమకు తగ్గ ప్రతిఫలం తగ్గటం లేదు, వారి శ్రమను కారు చౌకగా కాంట్రాక్టుర్లు దోచుకుంటున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. సకాలంలో మోడెం కొట్టించాలి. ఉల్టా,పల్టా, లోడింగ్ అన్ లోడింగ్, కళ్ళేదారి కమిషన్ ఇతర పనులకు 30%శాతం ఇవ్వాలి. కల్లాల దగ్గర వైద్య సదుపాయాల కిట్లు, మంచినీటి సౌకర్యాలను కల్పించే విధంగా జిల్లా అధికార యంత్రంగం చర్యలు చేపట్టా లని డిమాండ్ చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య, జిల్లా సమితి సభ్యులు అక్కి నర్సింహా రావు తదితరులు వున్నారు.





పి.విజయ్ కుమార్



కె.కిరణ్ కుమార్

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల

# జిల్లా కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షులుగా పి.విజయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక**

**శామ్, ఏప్రిల్25(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ ప్రభుత్వ కళాశాల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ (టిజిసిజిటిఏ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికలు స్థానిక కొత్తగూడెంలోని శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగాయి. ఈ ఎన్నికలకు ఖమ్మం ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.రవికుమార్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఎన్నికల్లో ఏకగ్రీవంగా అధ్యక్షులుగా పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.విజయ్ కుమార్, కార్యదర్శిగా ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.కిరణ్ కుమార్ ఎన్నికయ్యారు. ఎన్నికైన సభ్యులు కే.సురేందర్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శికి కృతజ్ఞతలు తెలియ జేశారు. రాష్ట్ర నాయకత్వానికి తమ మద్దతు తెలియజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అధ్యాపకుల సమస్యలపై కళాశాల అభివృద్ధికై తన వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డి.భద్ర య్య, సూరం శ్యామ్ ప్రసాద్, కామేశ్వరరావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రా చలం. సూరంపల్లి రాంబాబు, కుక్కల కార్తీక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వం చ. డి రమేష్, శ్రీనివాసరావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొత్తగూడెం. కిరణ్ కుమార్, శారద, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందు. తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ఫేయిర్ వెల్..





- ఆటపాటలతో సందడి చేసిన విద్యార్థులు
- శ్రీ వివేకవర్థిని డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో సంబురంగా వేడుకలు
- లక్ష్యసాధన దిశలో విద్యార్థులు ముందుండాలి
- గడిచిన 25 సంవత్సరాలలో అత్యుత్తమ ఫలితాలు
- శ్రీ వివేకవర్థిని విద్యా సంస్థల చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎంవి చౌదరి

**శామ్, ఏప్రిల్25 (కెరటం ప్రతినిధి)**

విద్యా ర్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించి అటు తల్లిదండ్రులకు కళాశాల ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని శ్రీ వివేకవర్థిని డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యాసంస్థల చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.వి చౌదరి ఆకాంక్షించారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని లక్ష్మీదేవి పెల్లి మండలంలో ఉన్న శ్రీ వివేకారెడ్డిని డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో అత్యంత ఘనంగా ఫేర్వెల్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గడిచిన 25 సంవత్సరాలలో మారుతున్న విద్య విధానాలు కనుగుణంగా అత్యుత్తమ ఫలితాలను సాధిస్తూ ప్లేస్మెంట్‌ను సాధిస్తూ విద్యార్థుల భవిష్యత్తు కోసం మరింత మెరుగు పరిచేందుకు కళాశాల అధ్యాపక బృందంతో పాటు యాజమాన్యం చేస్తున్న కృషి అమోఘం అన్నారు. వీరితోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు అందిస్తున్న ప్రోత్సాహం వలన ఎన్నో మెరుగైన ఫలితాలు సాధించేందుకు సాధ్యమవుతుందన్నారు. అత్యుత్తమమైన ఫలితాల సాధనలో తెలంగాణ రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానానికి చేసుకున్నటువంటి శ్రీ వివేకవర్థిని విద్యాసంస్థలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడుతుందన్నారు. అత్యధిక పరికరాలతో పాటు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి డిజిటల్ క్లాస్ రూమ్‌లో సౌకర్యంతో పాటు అనుభవం అంకితభావం గల ఆధ్యాపక బృందం చేత విద్యాబోధన చేస్తూ విద్యార్థుల ఫలితాల సాధనలో నెంబర్ వన్‌గా నిలబెట్టింది అన్నారు. కేవలం విద్య రంగంపైన దృష్టి సారించకుండా ప్రతిభగల క్రీడాకారులను కూడా ప్రోత్సహిస్తూ వారిని అన్ని రంగాల్లో ముందు ఉంచేందుకు తమ శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నామన్నారు. అందరి ప్రోత్సాహం వలన ఈ విద్యాసంస్థలు 25 వసంతాలను దాటి విద్యార్థులకు అందుబాటులో ఉండటమే కాకుండా డిగ్రీతోపాటు పోటీ పరీక్షలకు విద్యార్థుల భవిష్యత్తుకు ఎక్కడలేని విధంగా సరికొత్త ప్రణాళిక రూపంలో నాణ్యమైన విద్యను అందించేది శ్రీ వివేకవర్థిని అన్నారు. వివేకంతో ఆలోచించినప్పుడే సత్ఫలితాలు వస్తాయని అది వివేకవర్థిని కళాశాలలో చేరినప్పుడే సాధ్యమవుతుందని అదే నినాదంతో తాము ముందుకెళ్తున్నామన్నారు. తమ కళాశాలలో చదువులు పూర్తి చేసుకొని పై తరగతి లకు వెళ్లే విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించి మంచి ఉద్యోగాలలో స్థిరపడాలని ఆకాంక్షించారు. అనంతరం కళాశాల విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో కళాశాల సీఈఓ ఎం చైతన్యకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ సతీష్ వర్మ కళాశాల డీన్ సాయి అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# మోడల్ టెస్టులతో విద్యార్థుల ప్రతిభకు మెరుగు

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి మోడల్ ఎంసెట్, నీట్ పరీక్షలు
- ఈ నెల 26, 27, 28 తేదీల్లో మోడల్ ఎంసెట్
- ఏప్రిల్ 30 మోడల్ నీట్ పరీక్షలు
- పరీక్షల కన్వీనర్‌గా ప్రముఖ విద్యావేత్త, మాజీ ఎమ్మెల్సీ చుక్కా రామయ్య
- ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం





**శామ్, ఏప్రిల్25(కెరటం ప్రతినిధి)**

మోడల్ టెస్టులతో విద్యార్థుల ప్రతిభకు మెరుగుపరుచుకునేందుకు దోహదపడతాయని, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి మోడల్ ఎంసెట్, నీట్ పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయని, ఈ పరీక్షల్లో పాల్గొని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణాలో రాష్ట్ర స్థాయిలో మోడల్ ఎంసెట్, నీట్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక యూనివర్శిటీలలో నిష్ణాతులైన ఆచార్యుల చేత ప్రశ్నాపత్రాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఎస్ఎఫ్ఐ నిర్వహించే మోడల్ పరీక్షలకు ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారనీ తెలిపారు. గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ప్రైవేటు,ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితీసేందుకు, ఎంసెట్, నీట్ పరీక్షల గూర్చి అవగాహన కల్పించేందుకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంసెట్, నీట్ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న ఇంటర్మీడియట్ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరీక్ష ఆన్లైన్, ఆఫ్లైన్ పద్ధతిలో నిర్వహిస్తున్నామనీ, ఎంట్రీ ఫీజు రూ.100గా నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లాలోని విద్యార్థులు పరీక్ష వ్రాసేందుకు పూర్తి వివరాలకు 9492930835, 8309315251 నెంబర్లను సంప్రదించాలని ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం కోరారు.






## సెక్యూరిటీ గార్డుల సమస్యలు పరిష్కరించాలి

### సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్‌తో చర్చించిన రజాక్

**శామ్, ఏప్రిల్25(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు రజాక్ మంగళవారం సెక్యూరిటీ డిపార్ట్మెంట్ కార్యాలయాన్ని సందర్శించి సెక్యూరిటీ గార్డుల వివిధ రకాల సమస్యలపై సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్‌తో చర్చించారు. ఈ సందర్భంగా సెక్యూరిటీ డిపార్ట్మెంట్ విధులలో భాగంగా నిర్వహించే ఫిజికల్ ట్రైనింగ్, పరేడ్‌లను వేసవి ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున విరామం ప్రకటించాలని, సెక్యూరిటీ గార్డులు అందరికీ రెండు లీటర్ల కూల్ మినరల్ వాటర్ బాటిళ్లు అందించేలా చూడాలని, సెక్యూరిటీ చెక్పోస్ట్ పరిధిలో దుమ్ము అధికంగా లేస్తున్నందున వాటర్ స్ప్రేయింగ్ చేయించేలా సంబంధిత అధికారులతో మాట్లాడాలని సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి తో చర్చించారు. పై సమస్యలపై రజాక్ సమక్షంలో ఫిట్ సెక్రటరీ సుద్దాల నరసింగం ఆధ్వర్యంలో మెమొరాండం ఇవ్వడం జరిగింది.దీనిపై సానుకూలంగా స్పందించిన సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి పై సమస్యలు త్వరగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ మోహన్ రెడ్డి, మైస రాజేష్, వీరస్వామి, హనొక్ రాజు, విజయ్ కుమార్, సుబ్బారావు, త్రిపాటి, గులాం గౌస్, చంద్రమోహన్, కుమారస్వామి, అశోక్, ప్రశాంత్, రాజేశ్వరరావు, పూర్ణచంద్రరావు, సురేష్, ధర్మరాజు, సంపత్, గోపి, తదితరులు పాల్గొన్నారు.




## రజాక్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనానికి భారీగా తరలివెళ్ళిన టిబిజికేస్ శ్రేణులు

**శామ్, ఏప్రిల్25(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం క్లబ్ నందు భారత రాష్ట్ర సమితి పార్టీ నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐ.టీ, పురపాలక శాఖ మంత్రి కే.టీ.ఆర్ పిలుపు మేరకు కొత్తగూడెం శాసన సభ్యులు వనమా వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి టీబీజీకేఎస్ అధినాయకత్వం సూచన మేరకు టిబిజికేయస్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు ఉద్యోగులు భారీ ఎత్తున పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఏదైతే బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు అభివృద్ధి, ఎన్నో సంక్షేమ పథకాలు కల్పిస్తూ.. దేశంలోనే తెలంగాణ ముందు వరుసలో ఉన్నందున భారతదేశ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ ప్రతి రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు, దేశమంతా విస్తరింప చేసేలా, అందరికీ అందేలా చూడాలని తెలియజేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఖండించారు. ఈ కార్యక్రమంలో రిజినల్ సెక్రెటరీ కూసాన వీరభద్రం, ట్రెజరర్ గోపు కుమార్ స్వామి, జోసఫ్, జల్లి కిరణ్, బి.రాజేశ్వరరావు, ఫిట్ కార్యదర్శులు చిలక రాజయ్య, చెరిపల్లి నాగరాజు, ఎస్.కె గౌస్, మొహమ్మద్ సత్తార్, శనగరపు కుమార్, కె. నటరాజ్, టీబీజీకేఎస్ నాయకులు, చిరంజీవి, రామ్ సింగ్, రాయమల్లు, హైదర్ అలీ, పోశం శ్రీనివాస్, నరసింహ, అశోక్, కే నాగేశ్వరరావు, నామాల శ్రీనివాస్, షేక్ గౌస్, రమేష్, రమాకాంత్, కోరి, చిన్ని, నర్సి, కవిరాజ్, రెహమాన్ నాయకులు, కార్యకర్తలు, డీఎల్ఆర్ కార్మికులు, ఉద్యోగులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కొత్తగూడెం ప్రజలకు తీవ్ర మంచినీటి కష్టాలు

- 36 వార్డుల్లో ప్రతిరోజు టైం ప్రకారంగా కిన్నెరసాని మంచినీళ్లు అందించాలి
- ఇంటింటికి మిషన్ భగీరథ నల్ల పంపు కనెక్షన్లు తక్షణమే ఇవ్వాలి
- 23వ వార్డు కౌన్సిలర్, మునిసిపల్ ఫ్లోర్ లీడర్, సిపిఐ పట్టణ కార్యదర్శి వై. శ్రీనివాస్ రెడ్డి
- 23వ వార్డులో మహిళలు ఖాళీ బిందెలతో నిరసన



**శామ్, ఏప్రిల్25(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ప్రజల తీవ్ర మంచినీటి కష్టాలను తక్షణమే తీర్చాలని, 36 వార్డుల్లో ప్రతిరోజు టైం ప్రకారంగా కెన్నెరసాని మంచినీళ్లు అందించాలని.. ఇంటింటికి మిషన్ భగీరథ నల్ల పంపు కనెక్షన్లు తక్షణమే ఇవ్వాలని, డిమాండ్ చేస్తూ 23వ వార్డు కూలీ లైన్లో వివిధ బజార్లలో మహిళలు రోడ్ల మీదకు వచ్చి కాళీ బిందెలతో నిరసన తెలియజేశారు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న 23వ వార్డు కౌన్సిలర్, మునిసిపల్ ఫ్లోర్ లీడర్, సిపిఐ పట్టణ కార్యదర్శి వై. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కోట్లాది రూపాయలు కిన్నెరసాని రిపేర్లకు, మిషన్ భగీరథ పైపులైన్ల ఏర్పాటుకు ఖర్చు చేస్తున్న.. కిన్నెరసాని నిండా నీళ్లు ఉన్నా.. కొత్తగూడెం ప్రజలకు నీళ్లు నిల్ అని ఆవేదన వెలుబుచ్చారు. అధికారులు పాలకపక్షం నిమ్మకు నేరెత్తినట్లుగా, అధికారపక్షంవర్గ పోరుతో.. కాలం వెల్లదీస్తున్నారని విమర్శించారు. ప్రతినెల కిన్నెరసాని రిపేర్లకు 5 లక్షల చొప్పున కేటాయింపులు జరుగుతున్నాయని సంవత్సరానికి 65 లక్షలు ఐదు సంవత్సరాలకి నాలుగు కోట్లు ఖర్చు చేసిన నీళ్లు ప్రజల గొంతులోకి చేరటం లేదని ఆవేదన వెలబుచ్చారు. 42 కోట్లు ఖర్చు చేసి కొత్తగూడెం మున్సిపాలిటీలో రోడ్లన్నీ పగలగొట్టి పైపులైను వేసి ఇంటింటికి కనెక్షన్లు ఇవ్వటం మర్చిపోయారని .. ఇంకా కొన్ని వార్డుల్లో పైప్ లైన్లు వేయలేదని ఎప్పటికీ ఇంటింటికి నల్ల కనెక్షన్ ఇస్తారో కనుచూపుమేర కానరావడం లేదని ఎద్దేవా చేశారు, అదేవిధంగా ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కొత్తగూడెం మున్సిపాలిటీ 36 వార్డుల్లో మంచినీటి ఎద్దడి నివారణ కోసం హ్యాండ్ బోర్సు ఏర్పాటు, మినీ వాటర్ స్కీం బోర్లుఏర్పాటు ..రిపేర్లు, పైప్ లైన్ల మరమ్మత్తులు తదితర మంచినీళ్ళ పనుల కోసం 97 లక్షల రూపాయలు కేటాయించినప్పటికీ ఇంత వరకు ఎటువంటి పని జరగలేదని ఎక్కడ ఒక బోరు కూడా చేసిన పాపాన పోలేదని తీవ్రంగా విమర్శించారు. ఒకవైపు కిన్నెరసాని నీళ్లు రాక మరోవైపు మిషన్ భగీరథ నీళ్లు అందక రెంటికి చెడ్డరేవడిలా అంగట్లో అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని ఉన్నట్లు ప్రజలకు పండగల రోజులు కూడా నీళ్లు దొరకక మినరల్ వాటర్ ప్లాంట్లకు వెళ్లి డబ్బులు పెట్టి నీళ్లు కొనే దుస్థితి కొత్తగూడెం ప్రజలకు దాపరించిందని.. దీనికి మునిసిపల్ అధికారులు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని చెప్పారు. కిన్నెరసాని నుండి కొత్తగూడెం వరకు పైపులైన్లు పూర్తిగా పాడైపోయి నీళ్లు లీకులై పోతున్నాయని దాన్ని నివారించటం కోసం రేగళ్ల కాలవ తండా వద్ద సుమారు మూడు కోట్ల రూపాయల వ్యయంతో గత 4 సంవత్సరాల క్రితం వాటర్ ట్యాంకు నిర్మాణం చేపట్టి పనులు పూర్తయిన ప్పటికి కాలువ నీళ్ల కనెక్షన్ ఇవ్వటంలో అధికారులు ఎందుకు అలసత్వం చేస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే వాటర్ ట్యాంకు కనెక్షన్ ఇచ్చి రేగళ్ల నుండి ఇల్లందు క్రాస్ రోడ్డు వద్ద ఫిల్టర్ పెట్టుకునీళ్లు తీసుకువచ్చి ప్రతిరోజు కిన్నెరసాని మంచినీళ్లు ప్రజలకు అందేలా మరియు ప్రత్యామ్నాయంగా మిషన్ భగీరథ నీళ్లు కూడా అందేలా తక్షణమే గౌరవ కలెక్టర్ గారు, గౌరవ శాసనసభ్యులు గారు, గౌరవ మున్సిపల్ అధికారులు. పాలకవర్గం.. యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకొని తీవ్రంగా ఉన్న మంచినీటి సమస్యను ఎండాకాలంను దృష్టిలో పెట్టుకుని మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించి కొత్తగూడెంప్రజల దాహార్తిని తీర్చాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే కొత్తగూడెం ప్రజలను సమీకరించి మున్సిపల్ ఆఫీసులో ముట్టడించి ఖాళీ కుండల తోటి పెద్ద ఎత్తున ధర్నా.. నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు మహిళ సోదరీ మణులు కందుల జ్ఞానయ్య ,దాసరి జ్యోతి ,ఎం. బుచ్చి రాములు, కత్తెరరవీందర్, గడ్డం రాజయ్య, సావిత్రి, కొలిపాక లక్ష్మి ,రాజేశ్వరి, సృజన ,శిరీష ,శ్రీనివాస్, రాజు, ఉమా, రమేష్, కొండపల్లి కోట య్య, నాగయ్య, ముత్తమ్మ ,లక్ష్మి, ఆవుల సుజాత ,సురేషు, శారద, కొండపల్లి కృష్ణ, రవి, మామిడిపల్లి రఘు, విజయలక్ష్మి ,ఆగ్నేష్, నాతన్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ

**శామ్, ఏప్రిల్25(కెరటం ప్రతినిధి)**

అశ్వారావుపేట నియోజకవర్గంలోని చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంగళవారం గ్రామ శాఖ అధ్యక్షులు కళ్లెం వెంకటేశ్వర్లు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పతల ఏడుకొండలు, ఉపాధ్యక్షులు భూపతి శ్రీనివాసరావు,ఎంపీటీసీ లంక విజయలక్ష్మి, సీనియర్ జిల్లా నాయకులు గాదే శివప్రసాదరావు, సయ్యద్ ధావిద్ మియా, రైతు సమన్వయ మండల అధ్యక్షులు గాదె లింగయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఈసుబ్ మియ, సయ్యద్ గఫార్, సుంకర రామారావు, అంచ క్రిష్ణ, గూగులోత్ రమేష్, వెల్బ్బుల ఉపేందర్, సయ్యద్ సిన్సురుద్దీన్, ఎస్కె గాలిబ్, వడ్డెర సంఘం మండల అధ్యక్షులు దండుగుల సాంబశివ, కుంచాపు కాశి, దాసరి రామారావు, మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జీగా వీరాపురం రామలక్ష్మణ్

**శామ్, ఏప్రిల్25(కెరటం ప్రతినిధి)**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా చైర్మన్ మన్నె సతీష్, రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ పెట్టం ఖమ్మం పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జీగా సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి వీరాపురం రామలక్ష్మణ్ రావును ఇంచార్జీగా నియమిస్తూ నియామక పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా రామలక్ష్మణ్ రావు మాట్లాడుతూ సీఎల్పీ లీడర్ మల్లు భట్టివిక్రమార్కకి, టిపిసిసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే పోదెం వీరయ్యకి కాంగ్రెస్ పార్టీ, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్‌కి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినివిక్రమార్కకి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అహర్నిశలు కృషి చేస్తానని, తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని తెలిపారు.




## బీఆర్ఎస్ జెండా ఆవిష్కరించిన కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి

**శామ్, ఏప్రిల్25(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం పట్టణంలో వార్డు వార్డుకు బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణలో భాగంగా రామవరం సెంటర్లో కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ కార్యక్రమం కొత్తగూడెం క్లబ్బులో నిర్వహించే సందర్భంగా ముందుగా వార్డులో జెండా ఆవిష్కరణ చేయాలని కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు జెండా పండగను పండగ వాతావరణంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఉన్నాయని, మూడవసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ హ్యాట్రిక్ సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# చైర్‌పర్సన్ ఇంట తేనేటి విందులో పాల్గొన్న తుమ్మల

**బొకేతో స్వాగతం పలికిన చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి దంపతులు**

**శామ్, ఏప్రిల్25(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధుల సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొనడానికి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కొత్తగూడెం వస్తూ మార్గమధ్యలో కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి నివాసానికి వెళ్లారు. అనంతరం వారిచ్చిన తేనేటి విందును మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు స్వీకరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని స్వాగతం పలుకుతూ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, కాపు కృష్ణ దంపతులు బొకే ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముఖ్య నాయకులు, రామవరం బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.